
# కథావేదిక

ప్రతినెలా వైవిధ్యంగల కథలను అందిస్తూ కథాప్రియులకు వెతుక్కునే పనిలేకుండా కథలన్నీ ఒకేచోట చేర్చి, కత్తిరించి పొందుపరచుకుంటే చక్కని కథల సంకలనంలా మారి, మంచి కథను మళ్లీ మళ్లీ చదువుకునే చక్కని అవకాశాన్ని పాఠకులకు కలిగించే వినూత్న ప్రక్రియ... ఈ కథావేదిక.

## మా ఊరి కత

- బి. కృష్ణగోపాల్



పల్లెటూరు మా ఊరు. పట్టణానికి చేరువైన ఊరు మా ఊరు.

పాడి పంటలకు నిలయం మా ఊరు. ప్రకృతి అందాలకు ఆలయం మా ఊరు.

పల్లెటూరు మా...

''ఏంటి బాబు చదువుతున్నావ్..?''

కవితల సంపుటి చదువుతున్న రమణయ్య తల పైకెత్తాడు.

ఎదురుగా పుల్లయ్య తాత పుల్లలా నిలుచున్నాడు.

''కవితలు చదువుతున్నాను తాతయ్యా. ఏ కవి రాశాడో కాని, పల్లెటూరి గురించి చాలా గొప్పగా రాశాడు'' అన్నాడు రమణయ్య.

ఆ మాటలకు పుల్లయ్య తాత పులకరించలేదు. పుటుక్కున తెగిన తాడులా విరుచుక పడ్డాడు.

''హు! కవి'' కవి కనిపించనిది వినిపించగలడే కాని...కనబడుతున్నా 'కళ'లను చూసి కన్నీరు కార్చ లేడు కదా!'' అన్నాడు కాస్త ఆవేశంతో.

''మీరేమంటున్నదీ నాకర్థం కావట్లేదు తాతయ్యా!''

''అర్థంకాదు బాబు. అర్థం చేసుకొనే అవగాహనా మీకు లేదు. ఏ పల్లెలు చూసినా ప్రకృతి అందాలకు వికృతమవుతున్నాయి. పాడిపంటలు వేడి మంటలై నాయి. రంకు రాజకీయం రంకె వేసి, పార్టీల పేరుతో ప్రాణాల్ని సైతం...చులకనగా తీయగల వీరులు తయారయ్యారు'' అంటూ చరచరా వెళ్లిపోయాడు.

• • •

ఆ పల్లె పదహారేళ్ల కన్నెపిల్లలా వుంటుంది. ఏ అనుభూతి లేకుండా అడవిలో ప్రకృతి వడిలో అందంగా సృష్టించుకొన్న గట్టి పువ్వులా.. రోజురోజుకూ పల్లెకు ఎక్కువగా, పట్టణానికి తక్కువగా పెరిగిపోతోంది. ఆ పల్లెలో కాలే కడుపులతో మాడే మనుషులు వున్నారు. ఒకర్ని గురించి పట్టించుకోని మనస్తత్వం గల మనీషులున్నారు. కష్టపడి పన్జేసినా కడుపు నిండనివాళ్లు, కడుపు దహించే ఆకలి కోసం పదికో, పరక్కో వొళ్లమ్ముకునేవాళ్లూ వున్నారు. ఉన్న వూర్ని, కట్టుకొన్న పెళ్లాన్ని వదులుకోలేక కష్టించి పనిచేసే ఓపిక లేక తమ సంసారాలను పాలేర్ల చేతిలో పెట్టి మూడు నామల స్వామి గుడి దగ్గర 'పేకాట' ఆడే జల్సారాయుళ్లూ వున్నారు.

అదే వూళ్లో... క్రిష్ణమూర్తి అనే కోటీశ్వరుడు వున్నాడు. ఆయనకు కోట్ల రూపాయలే కాదు, కోటల్లాంటి నాపరాళ్ల ఇండస్ట్రీలు వున్నాయి. పెద్ద పెద్ద కొండల్లాంటి, రకరకాల రంగురాళ్ల నాపరాళ్ల గనులు వున్నాయి. అవి నిజంగా అతనివి కాదని, కార్మికులకు గవర్నమెంటువాళ్లు లీజుల పేరుతో పట్టాలు పంపిణీ చేస్తే..వాళ్లను అర్థం చేసుకొన్న క్రిష్ణమూర్తి లేబర్లకు, లిక్కర్లు, నాటుసారా నింపాదిగా తీసి వాళ్ల ఆస్తులను



## కష్టాలు

''సత్యం నువ్వేం బాధపడకు. నీ సుఖాల్లోనే కాదు, కష్టాల్లోనూ పాలుపంచుకుంటా...'' ఓదార్పుగా చెప్పింది శ్యామల.

''నాకసలు కష్టాలేం వున్నాయనీ?''

''నే చెప్పేది ఇప్పుడు కాదు. మన మ్యారేజ్ అయిన తర్వాత సంగతి'' వివరించింది శ్యామల.

## పొగడ్త

''నీకేమయినా మతిపోయిందా? పది పైసలు వేస్తారు, పావలా వేస్తారు. అంతేగానీ అడుక్కునేవాడికి ఐదు రూపాయలు వేస్తారా?'' మండిపడ్డాడు మంగారావ్.

''అచ్చం సౌందర్యలా వున్నావు తల్లీ అన్నాడులెండి'' మురిసిపోతూ చెప్పింది మంగతాయారు.

## మళ్లీ అందం

''అబ్బ! ఈరోజెంత అందంగా వున్నావ్ రాధా...''

''అబ్బా...మళ్లీ తాగొచ్చారా?'' రుసరుసలాడింది రాధ.


## ఈరోజే

''డాడీ! నీకో ఉత్తరం వచ్చింది'' తెచ్చి ఇచ్చాడు సునీల్.

ఉత్తరం తీసి చదివాడు సుబ్బారావ్.

''డియర్ సుబ్బారావ్..నీకు వివాహ శుభాకాంక్షలు. నీ శుభలేఖ ఈరోజే అందింది. ఇట్లు, మిత్రుడు కనకారావ్, ఆలస్యవారపేట.''

-పి.వి.రమణకుమార్ (చిలకలూరిపేట)




ఆక్రమించుకున్నారని గిట్టనివాళ్లంటారు. ఎవరేమనుకున్నా క్రిష్ణమూర్తి కోటీశ్వరుడు.

వారు మంచోరు కాబట్టి కార్మికుల కడుపునిండా ఆకలి తీర్చలేకున్నా, పదహారు గంటలు పనిచేయించుకొని అర్ధాకలితో ఆదుకుంటున్నారు.

కార్మికులు మాత్రం అర్ధాకలితో అనారోగ్యంగా బాధపడుతున్నా, తను మాత్రం కార్మికుల కన్నీరుతో కొట్లు గడించి కొట్టుమిట్టాడుతున్న పేదవాడి ప్రాణాలను చూచి సానుభూతి వర్షం కురిపిస్తాడు. ఆమాత్రం సానుభూతి చాలు పేదవాడి గుండెను చీల్చడానికి. ఆ సానుభూతే వారికి కొండంత ఆశ. ఆనందంతో ఉప్పొంగిపోతారు. నిజంగా బీదవారికి తినడానికి తిండి లేకున్నా ప్రాణాలు పటాపంచలై గాలిలో కలిసిపోతున్నా గొప్పోడి సానుభూతితో పేదవారు మనసు నింపుకొని ప్రాణాలు అర్పిస్తారు. అందుకే వాళ్లంటే వల్లమాలిన ప్రేమ క్రిష్ణమూర్తికి.

• • •

అదిగోనండి! అక్కడ...అక్కడ...అక్కడే...

వాళ్లు పగటి వేషగాళ్లు కాదండి!...

అచ్చం పోలీసోళ్లే...

సంగతేంటంటారా!

అందుకో పెద్ద కథ వుందండి. అటువేపే. వేపచెట్టు క్రింద శవాన్ని చూసారు కదా! ఆ శవం శంకరయ్యదండి. శంకరయ్య చాలా మంచోడండి. అతను కృష్ణమూర్తిగారి ఇంటిలో పాలేరండి. పాలేరే కాదండి. గిట్టనివాళ్లంతా కృష్ణమూర్తిగారి ఇంటిలో పార్ట్‌నర్ అంటారండి. ఎవరేమనుకున్నా అతను పాలేరేనండి.

ఓరోజు...

మిట్టమధ్యాహ్నం నట్టిండలో ఆకాశం మేఘావృతమయింది. కదులుతున్న మబ్బులకి గాలి తోడై పూరి గుడిసెలకు, పాకలకు పూనకాలొచ్చాయి. పొలం పనులు చేసి అప్పుడే అడుగు పెట్టాడు కృష్ణమూర్తి గారింటిలో శంకరయ్య.

ఎదురుగా వనజమ్మ. కృష్ణమూర్తిగారి భార్య. వనజమ్మకు అద్భుతమైన అందం వుంది. నగా నట్రా తాలూకు మదం వుంది. అంతకుమించి ఆమెకు బీదవారిని పరామర్శించే హృదయం కూడా వుంది.

అందుకు ఎన్నో కథలు చెబుతుంటారు. తను పుట్టింటి నుంచి తెచ్చుకొన్న బంగారు నగలకన్నా, తన పాచి పండ్ల భర్త క్రిష్ణమూర్తి కన్నా, ఎర్రగా బుర్రగా వున్న పాలేర్లంటే మరింత ఇష్టమని అంటూ వుంటారు. ఇంత గొప్ప మనసున్న వనజమ్మ గురించి ఇంతకంటే ఎక్కువ చెప్పనవసరం లేదనుకుంటా!

రోజూ టయానికి భోజనానికి వచ్చే శంకరయ్య ఆరోజు మాత్రం ఆలస్యంగా వచ్చేశాడు. ఇంత ఆలస్యమయిందని ఆమె ఆరా తియ్యలేదు. అతను సమాధానం చెప్పలేదు.

ఎందుకంటే..అతను ఎపుడు రావలసింది ఆమె ముందే ఆజ్ఞ వేసింది కనుక.

ముందుగా శంకరయ్యను చూసి వనజమ్మ చిన్నగా నవ్వింది. ఎటో చూపిస్తూ చేత్తో సైగ చేసింది. మతిపోయింది శంకరయ్యకు.

అనంతరం ఆమె చెప్పిన చోటుకు వచ్చేసాడు. తటపటాయిస్తున్న శంకరయ్య వంటిమీద చెయ్యివేసి ఆమె అందమైన రూపాన్ని అతనికి సమర్పించింది. బాలగోపాలుడు వెన్న జుర్రినట్టు ఆమె అందాలన్ని ఆబగా దోచుకున్నాడు శంకరయ్య. చాలా రోజుల వరకు శంకరయ్య ఆమె శరీర స్పర్శతో పులకించిపోయాడు.

ప్రతి మనిషికి జీవితాంతం తీపి లాంటి పౌర్ణమి వుండదు. చేదు లాంటి అమావాస్య చవిచూడాల్సిందే!

ఇప్పుడిప్పుడే శంకరయ్య జీవితానికి అమావాస్య రావడంలో ఆశ్చర్యం లేదు. శంకరయ్య అమావాస్యను అనుభవించటానికి కారకుడు రాజేష్.

ఆ రాజేష్ ఎవరో కాదు.

వనజమ్మకు కావల్సినవాడు. ఒకప్పుడు కౌగిలించుకున్నవాడు. వరుసకు మరిది.

వ్యాపార నిమిత్తం చూసుకొనటానికి క్రిష్టమూర్తికి కొండంత అండగా వచ్చాడు. రాజేష్‌వి రాక్షసి కళ్లు కాబట్టి..తన వదినకు శంకరయ్యతో వున్న రంకు భాగోతాన్ని పసికట్టాడు. తన వదిన ఏమీ కానివాడు, వెర్రివెంగళప్ప లాంటి శంకరయ్యతో కులకడం బొత్తిగా ఇష్టం లేక- ఈ విషయాన్ని డైరెక్టుగా వనజమ్మతోనే సంప్రదించాడు. శోభనం నాటి పెళ్లికూతురిలా ఒకంత సిగ్గుతో ముసిముసిగా నవ్వేసింది వనజమ్మ.

''ఆకలి కాని ఆకలి అటువంటిది మరిదీ! మీ అన్నగారేమో ఇంటిపట్టున వుండడాయె! నేనేమో...సినిమాలో వదిన పాత్ర లాంటిదాన్నని చెవులు కొరుక్కుంటారు. మరి నేనేమి చెయ్యను'' సింపుల్‌గా సమాధానమిచ్చింది వనజమ్మ. ఆమె మాటలకు రాజేష్ రాతిగుండె మండిపోయింది. తమాయించుకొని కొద్దిసేపటి తర్వాత ఇలా అన్నాడు.

''ఇంటి గుట్టు రట్టు చేస్తున్నావ్! చూస్తూ నేనెలా వూరుకోను?'' సమాధానం ఇవ్వలేదు సరసాల వనజమ్మ.

• • •

రోజులాగే...తెల్లారింది ఆరోజూను.

మీ సంపద పెరిగితే చాలు దేశం ఏమైతే మాకేం అనే కుళ్లు రాజకీయ నాయకుడిలా! సూర్యుడు ధైర్యంగా వచ్చేడు ఆకాశంలోకి.

శంకరయ్య ఇస్త్రీ ఖద్దరు బట్టలను చూసి ఓర్వలేని కులస్థులు శంకరయ్యతో కయ్యానికి దిగారు. ఇంటి ముందర జాగా పేరుతో అతని తెల్లబట్టలపై మట్టి.

పెంట జల్లారు. అతనికి కోపం నడినెత్తికొచ్చింది. క్రిష్ణమూర్తిగారి పాలేరునన్న అహంకారముంది. అందుకే చేయెత్తి చిటపట లాడించాడు. నోటికొచ్చినట్టు తిట్టి, ప్రగల్భాలు పలికాడు. చివరకు చిందులు కూడా వేసాడు.

శంకరయ్య అటు వెళ్లగానే రాజేష్ ఇటు ప్రత్యక్షమయ్యాడు. తన్నులు తిన్న పరాయివాళ్లను పరామర్శించాడు. తమ గుండెలకు తనే అండ అన్నాడు. తియ్య తియ్యని మాటలు చెప్పాడు. చిద్విలాసంగా నవ్వాడు. వాళ్లకు మసి పూసి మారేడుకాయ చేసి అక్కడ నుండి మటుమాయమయ్యాడు.

లోక చరిత్ర ప్రకారం శంకరయ్య కుండపోత ఎండలో నింపాదిగా నాటుసారా మైమరచి తాగాడు. తుళ్లి తుళ్లి పడి, పగటి వేషగాడయ్యాడు. వాడిని పోలీసోళ్లు పసిగట్టారు. వాడి పగవాళ్లతో పైకం పుచ్చుకొన్న పోలీసోళ్లు పెట్రేగిపోయారు. శంకరయ్యను స్టేషనుకు రమ్మన్నారు. రానన్నాడు శంకరయ్య. శంకరయ్య చెంప పగిలింది. ''మరోసారి నోరెత్తావా! లాఠీతో లాగిస్తా!'' ముందుకొచ్చాడు హెడ్డు. శంకరయ్య మారు మాట్లాడలేదు.

తన జీవితంలో పోలీసోళ్లు జోక్యం చేసుకున్నారని అర్థం అయింది శంకరయ్యకు.

సరిగ్గా అప్పుడే అక్కడ దాపురించాడు రాజేష్. అతని కనుసైగలతో పోలీసోళ్లు వెళ్లిపోయారు. శంకరయ్యకు ప్రాణం వచ్చింది.

• • •

''చూడవోయ్ శంకరం! నీవేం మగాడివయ్యా! నీమీద చేయెత్తినోళ్లను చూస్తూ వదిలి పెడతావా! ఆ కోటయ్యగాడి బ్రతుకెంత? నీ ప్రిస్టేజెంత?'' బాగా గీకాడు రాజేష్.

అప్పుడు అర్థమయింది శంకరయ్యకు తమ ఘర్షణ విషయం. ''నేనే వాడ్ని కొట్టానయ్యా'' మాట్లాడబోయాడు. రాజేష్ అతన్ని మాట్లాడనివ్వలేదు.

''నీ వంశ మర్యాదలు ఏమి కావాలి? మా పరువేం కావాలి? క్రిష్ణమూర్తిగారి పాలేరు తన్నులు తిన్నాడంటే... అన్నయ్యగారి విలువ ఏమి ఏడ్చినట్టు. చూడు..ఏం చేస్తావో నాకు తెలియదు. తెల్లవారే లోపల నిన్ను తిట్టిన ఆ కోటయ్యగాడు ప్రాణాలతో వుండకూడదు'' అంటూ చేతిలో వున్న క్యాష్ బ్యాగులోనుండి కొంత క్యాష్ ఇచ్చాడు. రాజేష్ ఉదార స్వభావుడనుకున్న శంకరయ్య కళ్లు చెమ్మగిల్లాయి.

• • •

ఊరికి ఉత్తరాన వున్న ఆ బంగళా పూర్వం నందవరాన్ని ఏలిన నందన చక్రవర్తిగారి కోటలా వుంటుంది. హుందాగా చూడముచ్చటగా వుంటుంది. ఆ భవంతి క్రిష్ణమూర్తిగారి కష్టార్జితం. అలాగని క్రిష్ణమూర్తిగారు ఎప్పుడు ఆ భవనంలో కాపురముండలేదు. కాకపోతే...సరదాగా అప్పుడప్పుడు, మనసయినప్పుడు కన్నెరికాలు చేయడం హాబీ. అందుకే ఆ బంగళా కట్టించాడు ఊరికి దూరాన.

ఆరోజు బంగళా ముందు కొంతమంది చేతులు కట్టుకొని నిలబడ్డారు. వారిలో కోటయ్య కూడా వున్నాడు.

రాజేష్...రాజులాగా ఠీవిగా అల్యూమినియం చైర్‌లో కూర్చున్నాడు. వాళ్లు చెప్పిందంతా విని...చివరకు నోరెత్తాడు.

''కొజ్జాన కొడుకుల్లారా! వాడు ఒక్కడు, మీరు పదిమంది. నాకు చెప్పటానికి మీకు సిగ్గు లేదట్రా. ఎందుకు బ్రతకాలిరా ఈ ముండ బ్రతుకు. వేసేయండి! ముందు వాడ్ని...వాడు మా పాలేరని వదిలేయండనేం చెప్పడంలా? అన్యాయం చేసినవాడిని ఎదురించడం మానవ ధర్మం. తలా కొంత చందాలు పోగుచేసికొని వాడిని ముందు నరకండి! తర్వాత నాదగ్గరకు రండి. ఆపైన నేను చూసుకుంటాను'' వాళ్లను ఉసిగొల్పాడు రాజేష్.

''ధర్మ పెభువులు'' అంటూ సాష్టాంగ పడ్డాడు కోటయ్య.


రోజులాగే ఆరోజు కూడ కోడి కూతతో పల్లె తెల్లారింది. పల్లెమీది ఆకాశం తెల్లబడింది. పల్లె ఆవులించి, ఒళ్లు విరిచింది. హడావుడిగా ఎవ్వరి పనులు వాళ్లు చేసుకొనడానికి నిష్క్రమిస్తున్నారు. పిచ్చుకలు 'కిచ కిచ'మంటూ అటు ఇటు ఎగురుతున్నాయి. ఆలమందలు 'అంబా' అంటూ మేతకు దౌడు తీస్తున్నాయి. అప్పుడు పొక్కింది శంకరయ్య చచ్చాడని కాదు...చంపబడ్డాడని. మరుసటిరోజు ఫిర్యాదుకు వచ్చారు పై గుంపువారు, క్రింది గుంపువారు. న్యాయ నిర్ణేత రాజేష్ ఆధిపత్యంలో సభ జరుగుతోంది. రాజేష్ చెప్పుకపోతున్నాడు...

''నేను చెప్పేది ఏమిటంటే...? పోయినవాడు తిరిగి రాడు. వాడికోసం మీరందరు ప్రాణాలను బలి చేసుకోవద్దు. మీరందరు కలసికట్టుగా నేను చెప్పినట్టు పనులు చెయ్యాలి. ఇప్పుడున్న ప్రభుత్వం మనది. ఎగస్పార్టీ మనదే. ఇతర పార్టీలు మనవే! వచ్చే ఎన్నికల్లో యం.ఎల్.ఎ.గా నిలబడదామనుకుంటున్నా. నేను చెప్పినట్టు మీరు నాకు ఓటు వేసి గెలిపించాలి!...మీకు పప్పులోకి ఉప్పు నేనిస్తాను. చారులోకి పసుపు నేనిస్తాను...నేను చెప్పినది మీకు అర్థం అయిందా!'' దబాయించినట్టు అడిగాడు రాజేష్. గొర్రెల్లాగ తలలు వూపారు అలవోక జనం.

తలుపు చాటునుండి సంభాషణ వింటున్న వనజమ్మ ముసిముసిగా నవ్వుకుంది. మురిపెంగా అద్దంలో తన అందాన్ని చూసికొని రాజేష్ కోసం ఎదురు చూస్తోంది వగలాడి వనజమ్మ!

★

## మీనా 'ప్రేమాయణం'





మీనా 'కాదు' అంటుంది గానీ, నిజంగానే ఆమె ఓ తమిళ దర్శకుడితో ప్రేమలో పడ్డట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ విషయం గురించి మీనా సన్నిహితులను ప్రశ్నిస్తే, వాళ్లు తడబడి మాట మార్చే ప్రయత్నం చేస్తున్నారు తప్ప 'కాదు' అని సూటిగా చెప్పలేకపోతున్నారు. మీనా నిజంగానే ఓ దర్శకుడి ప్రేమలో పడితే, ఇలా 'కాదు' అంటూ లోకాన్ని బుకాయించడం ఎందుకు?! అందుకు సమాధానంగా వినిపించినదేమిటంటే, మీనా తల్లి 'ఈ విషయంలో కూతుర్ని నోరు విప్పకుండా చేస్తుందట. 'ఇలాంటి వ్యవహారాలు బయటకొస్తే గ్లామర్ హీరోయిన్‌కి ఇమేజ్ పడిపోయి డిమాండ్ తగ్గిపోతుందని 'ఆవిడ కూతుర్ని భయపెడుతోందని వినికిడి. పైగా 'కుష్బూను ప్రేమించానన్న సుందర్, రోజాను వెంట తిప్పుకున్న సెల్వమణి ఇప్పుడు ఆ అమ్మాయిల్ని ఎలా మోసం చేసారో చూడు. కాబట్టి తమిళ దర్శకుల్ని ప్రేమిస్తే ఆ తర్వాత తీరిగ్గా ఏడవలసి వుంటుందని' కూతురి మనసు మార్చే ప్రయత్నమూ చేస్తుందా తల్లి. ఎంతయినా లక్షలు సంపాదించే 'బొమ్మ' చేజారిపోతుందంటే, తల్లికయినా బాధగానే వుంటుందేమో ననిపిస్తుంది మీనా కథ వింటే!

-జె.వి.బాబు

